

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

గురువారం 01-08-2024 పేజీలు : 12


## భారీ వర్షాలు కూలిన ఇల్లు

ఎల్లారెడ్డి, జులై31(విజన్ ఆంధ్ర): సదాశివనగర్ మండలం యాచారం గ్రామానికి చెందిన మాలోత్ మదన్ ఇల్లు మంగళవారం కురసిన భారీ వర్షానికి కూలిపోవడం జరిగిందని తెలిపారు.అయితే ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు.ప్రభుత్వ అధికారులే గుర్తించి తనకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని అన్నారు.





ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

సహజ వ్యవసాయ విధానాలు, వాటిపై రైతులకు కల్పిస్తోన్న అవగాహన కార్యక్రమాలపై పాలేకర్‌ని సిఎం వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గో ఆధారిత, సహజ వ్యవసాయ వధానాలపై తాను రాసిన పుస్తకాన్ని పాలేకర్ ముఖ్యమంత్రికి అందజేశారు.

## స్వశక్తి రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- కరీంనగర్ మిల్క్ సొసైటీ తో సమన్వయం చేసుకొని 1800 పాడి పశువుల యూనిట్ల ఏర్పాటు
- మైక్రో ఎంటర్ప్రైజెస్ విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు
- స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన సిరిసిల్ల
- ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

11 లో

రాజన్న సిరిసిల్ల విజన్ ఆంధ్ర జూలై 31: ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులను సృష్టించి, ఆర్థికంగా అభివృద్ధి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.



## డీసీహెచ్ఎస్‌గా డా॥ పంతగాని పెంచలయ్య



రాజన్న సిరిసిల్ల విజన్ ఆంధ్ర జూలై 31: జిల్లాలోని ఆసుపత్రుల సమన్వయ అధికారిగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పంతగాని పెంచలయ్య బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించారు. పెంచలయ్య సర్జన్ గా మంచి గుర్తింపు పొంది, రికార్డు స్థాయిలో ఆపరేషన్లు చేసిన అనుభవం కలిగిన డాక్టర్ గా ప్రజల్లో ఆదరణ పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ పంతగాని పెంచలయ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను పెంచలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

## చేగుంట మరియు చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి ఎఫ్ ఐ ఆర్ లను నిష్పక్షపాతంగా నమోదు చేయాలి**

**డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలి**

**జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.**

మెదక్, (విజన్ ఆంధ్ర ) జూలై 31: మెదక్ జిల్లా ఈ రోజు చేగుంట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు. అనంతరం స్టేషన్లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందులో బాగంగా పోలీస్ స్టేషణకి వచ్చిన ఎస్. పి గారికి చేగుంట పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీ. బాలరాజు గారు ప మొక్క ను ఇచ్చి స్వాగతం పలికారు.

ఈ సంధర్భంగా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్ లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ స్టేషన్ వస్తే న్యాయం చేకూరుతుంది అనే విధంగా పని చేయాలనీ తెలియచేసారు.

నేర పరిశోధనలో ఇన్వెస్టిగేటివ్ అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్

## గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి



జహీరాబాద్ జులై 31 (విజన్‌ఆంధ్ర) : గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు కోహీర్ పోలీసులు తెలిపారు. మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గుర్తుతెలియని (35) సంవత్సరాల మహిళ జులై 30వ తేదీ మంగళవారం నా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడానికి గమనించిన కోహీర్ పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు పోలీస్ అని తెలిపారు. అలాగే ఆమె ఎవరనేది తెలుసుకోనుటకు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

**నూతన చట్టాలు, సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాల పైన అవగాహన కలిగి ఉండాలి**

- జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్

11 లో

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు సేవలు అందించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



2 లో

## జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ అందుకున్న గొట్టిపర్తి వాసి చందా మహేష్

నల్లగొండ, జులై 30 (విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన చందా ఉప్పలయ్య, మల్లమ్మల కుమారుడు చందా మహేష్ వ్యాయామ విద్యలో జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. మహేష్ వ్యాయామ విద్యలో "ప్రిడిక్షన్ ఆఫ్ ప్లేయింగ్ ఎబిలిటీ ఆఫ్ కబడ్డీ ప్లేయర్ అంత్రప్రోమెట్రిక్ మరియు ఫిజికల్ ఫిట్నెస్ కాంపోనెంట్స్" విభాగంలో చేసిన పరిశోధన గాను డాక్టరేట్ ను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సునీల్ కుమార్, ప్రొఫెసర్ దిలీప్ కుమార్ ల పర్యవేక్షణలో పరిశోధన చేసినట్లు తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ సునీల్ కుమార్, ప్రొఫెసర్ దిలీప్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ కుమార్ ప్రస్తుతం అనురాగ్ యూనివర్సిటీలో వ్యాయామ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. జెఎన్టియు నుంచి డాక్టరేట్ అందుకున్న మహేష్ కుమార్ ను అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సెక్రటరీ నీలిమ, యూనివర్సిటీ డీన్ మరియు ఆచార్యులు, సహాయ ఆచార్యులు అభినందించారు. గ్రామస్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి జేఎన్టీయూ నుండి డాక్టరేట్ రావడం పట్ల మండలానికి చెందిన పలువురు విద్యావేత్తలు మహేష్ అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి



వనపర్తి జిల్లా జూలై 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు 24 గంటలు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం వనపర్తి జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, శస్త్ర చికిత్సల వార్డు, ఎస్ ఎన్.సి. యు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న బెడ్ ల వివరాలు, వివిధ రకాలైన రిజిస్టర్లను పరిశీలించారు. రోజుకు ఎన్ని ఒ.పి లు నమోదు అవుతున్నాయి, ప్రసవాలు ఎన్ని, ఇతర ఆసుపత్రులకు రేఫర్ చేసిన రిజిస్టరును పరిశీలించారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రైవేటుకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అధికంగా జరిపించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్.యం.ఒ డా. బంగారయ్య, గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ హెడ్ డా. అరుణ కుమారి, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చేగుంట మరియు చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

(... మొదటి పేజీ తరువాయి)

అధికారికి తెలియ చేయాలనీ భాధిత వ్యక్తులు ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్ వస్తే వారి సమస్యను విని వారికి న్యాయం చేస్తాం అనే నమ్మకం కలిగేలా ప్రవర్తించాలని ఎస్పీ తెలియజేశారు.

పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని మరియు వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని పోలీస్ ఉ ద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమ శిక్షణ తో ఉద్యోగం చేయాలనీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ శ్రీ. వెంకట రెడ్డి గారు,రామాయంపేట సిఐ శ్రీ. వెంకట రాజా గౌడ్ గారు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు యుక్త వయస్సులో ఆకర్షణకు గురికారాదు - కోస్గి సిఐ. దస్రు నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జులై 31,(విజన్ ఆంధ్ర): బుధవారం మధ్యాహ్నం కోస్గి మండల కేంద్రంలోని ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై కోస్గి సిఐ దాస్రు నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... విద్యార్థులు యుక్త వయసులో ఆకర్షణకు గురై ప్రేమ వ్యామోహం అంటూ చదువుకు దూరంగా ఉండరాదని చదువుపై శ్రద్ధ కనబరచాలని కోరారు. ఈ వయస్సులో చదువుని నెగ్లెట్ చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని కావున ఈ సమయంలో బాగా చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని మంచి ఉద్యోగం వస్తే జీవితాంతం సుఖపడతారని తెలిపారు. లేకపోతే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. మంచి ఉద్యోగం సాధిస్తే మీ బంధువులలో, స్నేహితులలో, ఊరిలో మంచి గౌరవం ఉంటుందని ఆయన అన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాలేజీలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు కాలేజీలో సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని చాలామంది ఇప్పుడు రీల్స్ చేస్తూ సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని, సెల్ ఫోన్ ని కొత్త కొత్త నూతన విషయాలు తెలుసుకోవడానికి, నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలి కానీ అనవసరంగా వాటితో గడిపి కాలాని వృధా చేసుకోరాదు అని తెలిపారు. కాలేజీకి వచ్చే వారు చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులే ఉంటారు కావున బాగా చదువుకోవాలని, ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదవి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. కాలేజీకి వచ్చే విద్యార్థులు బైక్ల పైన చెక్కర్లు కొడుతూ, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయడం జరుగుతుంది అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతుంది కావున విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడవ రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈశ్వర్ రెడ్డి, లెక్చరర్స్ రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, పోలీస్ కానిస్టేబుల్స్ అంజయ్య నరసింహులు, రామకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



యాదాద్రి జూలై 31 వలిగొండ (విజన్ ఆంధ్ర) గత 40 సంవత్సరాల నుండి వైద్య ఆరోగ్యశాఖలో అంచెలంచెలుగా ఎదుగుతూ సి హెచ్ ఓ గా వెంకటయ్య విధులు నిర్వహించి బుధవారం పదవి విరమణ చేశారు పదవి విరమణ అనంతరం శేషా జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని డాక్టర్ స్వర్ణలత అన్నారు ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది వెంకటయ్య దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తూ ఎలాంటి మచ్చ లేకుండా పనిచేసి సిహెచ్ ఓగా వెంకటయ్య అందరి మన్ననలు పొందారని కొనియాడారు ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించిన ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయమని అన్నారు తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని తోటి సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వామి. జ్యోతి. శాంతి కుమార్. తేజస్విని జ్యోతి. హెచ్ ఈ ఓ వెంకటేశం సూపర్వైజర్లు సువర్ణ కుమారి. భాగ్యమ్మ. శౌరి ఏఎన్ఎంలు సెకండ్ ఏఎన్ఎంలు స్టాఫ్ నర్సులు ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమస్యల నివృత్తికై ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి



కారేపల్లి,జూలై 31(విజన్ ఆంధ్ర) : సింగరేణి మండలంలో ప్రతి సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజా దర్బార్ (ప్రజావాణి) నిర్వహించబడునని ఎమ్మార్వో ఎస్.సంపత్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారంగా ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని వారి ఆదేశానుసారంమండల స్థాయి అధికారులగు తాసిల్దార్,ఎంపీడీవో,ఎంపీఓ,ఎంఈఓ,ఏఈ కరెంట్ డిపార్ట్మెంట్,ఏపీఎం,ఐసిడిఎస్ సూపర్వైజర్ లు,ఏఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్,ఏఈ ఆర్డబ్ల్యూఎస్,పీహెచ్సీ సూపర్వైజర్ లు,వెటర్నరీ డాక్టర్ ఇతర మండల స్థాయి అధికారులు అందరూ హాజరుకావాలని ఎమ్మార్వో తెలిపారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డే తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించబడునని, మండల అధికారులు అందరూ తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుంచి వచ్చే వినతి పత్రాలను స్వీకరించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అందరం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



ఎల్లారెడ్డి, జులై31(విజన్ ఆంధ్ర): సదాశివనగర్ మండలం మర్కల్ సాంఘిక మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు,చంద్రిక ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా కళాశాలలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ఉ పాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కళాశాలకు ఎనలేని సేవలు చేశారని తెలిపారు. బదిలీపై వెళ్లిన నూతన కళాశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయిని,అకాడమిక్ కోఆర్డినేటర్ వనజ,ఉపాధ్యాయులు ఉన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



ముత్తారం,జూలై 31(విజన్ ఆంధ్ర) మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ముత్తారం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు, భూసేకరణ,వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం కింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ముత్తారం మండల తహసిల్దార్ సుమన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 20 వ రోజుకు చేరిన రైతుల నిరాహార దీక్ష

### పరిష్కారానికి కృషి చేస్తానన్న ఎస్ ఐ. పుష్పరాజ్



నర్సాపూర్ టౌన్ జులై 30 విజన్ ఆంధ్ర న్యూస్ : కొండ పోచమ్మ వద్దు - సెమీ అర్బన్ ముద్దు అనే నినాదంతో రైతులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారానికి 20 వ రోజూకు చేరుకున్నాయి. కొండపోచమ్మ కాలువ నిర్మాణం వల్ల 56 గ్రామాల అభివృద్ధి వెనుకబడుతుందని, భవిష్యత్తులో సెమీ అర్బన్ గా అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా ఈ కాలువ ప్రతిపాదన పరిశీలించాలని కోరుతు. నేడు చిన్న చింతకుంట, చెన్నాపూర్ మరియు బ్రహ్మనపల్లి రైతులు నరసింహ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, రామకిషన్, రాజమౌళి, శ్రీశైలం యాదవ్ మరియు జయరాం నాయక్ పాల్గొన్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఎస్సై పుష్పరాజ్ సందర్శించారు. గత 20 రోజులుగా దీక్ష చేస్తున్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారితో చర్చించారు. అనంతరం రైతుల తో కలిసి ఆర్డిఓ కార్యాలయం వెళ్లి రైతుల సమస్యలపై ఆర్డిఓకు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చేవెళ్ళ,జులై 31 (విజన్ ఆంధ్ర): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు, సమాన అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ చేవెళ్ల కో.ఆర్డినేటర్ షేక్ మహబూబ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తుల ముగింపు ఈనెల 18వ తేదీ వరకు ఉంటుందన్నారు. వివరాల కోసం 9908 640 914 నంబర్ ను సంప్రదించాలన్నారు.

## సమీకృత మార్కెట్, వే సైడ్ మార్కెట్ భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలి - కలెక్టర్



వనపర్తి జిల్లా జూలై 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని సదుపాయాలతో నిర్మించిన ఆధునిక సమీకృత మార్కెట్, వే సైడ్ మార్కెట్ భవనాలను ఉపయోగంలోకి తెచ్చేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం పెబ్బేరు రోడ్డులో 1.6 ఎకరాల స్థలంలో రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక వే సైడ్ మార్కెట్‌ను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. 78 షాపులతో పాటు మరుగుదొడ్లు, క్యాంటీన్, తాగు నీరు, ఫ్యాన్‌లు, పిల్లలు ఆదుకునేందుకు ఆట స్థలం వంటి సకల సదుపాయాలతో నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెూల్ సేల్ కూరగాయలు అమ్మే వ్యాపారులు, రైతులు స్వయంగా పండించిన కూరగాయలు, పళ్ళు అమ్ముకునే వారికి ఈ వే సైడ్ మార్కెట్ లో ఉచితంగా షాపులు కేటాయించాలని సూచించారు. ఇక నుండి వనపర్తి పట్టణంలో రోడ్డు పక్కన హోల్ సెల్ కూరగాయలు అమ్మడానికి వీలు లేదని, కూరగాయలు అమ్మే సంఘాల వారితో మాట్లాడి వే సైడ్ మార్కెట్ కు తరలించాలని చెప్పారు. వాచ్ మెన్ తో పాటు, ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసేందుకు లేబర్ ను పెట్టాల్సిందిగా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. అనంతరం పట్టణంలో రూ. 19.50 కోట్ల వ్యయంతో 2.4 ఎకరాల స్థలంలో అత్యాధునికమైన పద్ధతిలో నిర్మించిన సమీకృత మార్కెట్ భవనాన్ని సందర్శించారు. కూరగాయలు, పళ్ళు రిటైల్ గా అమ్మే వ్యాపారులకు ఈ షాపులు ఉచితంగా కేటాయించాలని అధికారులను ఆదేశించారు. మటన్, చికెన్ వ్యాపారస్తులు బయట అమ్ముకోకుండ సమీకృత మార్కెట్ లో అన్ని సదుపాయాలతో నిర్మించిన షాపులను కేటాయించాలని సూచించారు. అదేవిధంగా దాదాపు 81 షాపులు ఉన్నాయని వాటిని మార్కెట్ విలువ ఆధారంగా ఆయా వ్యాపారాలు చేసుకునేందుకు షాపులు అగ్రిమెంట్ చేసుకొని కేటాయించాలసి ఆదేశించారు. అదేవిధంగా సూపర్ మార్కెట్ ఏర్పాటుకు చాలా అనువైన సదుపాయాలు ఉన్నందున ఆసక్తి ఉన్న సూపర్ మార్కెట్ వ్యాపారులకు రెంటల్ బెస్ అగ్రిమెంట్ చేసుకొని ఇవ్వాల్సిందిగా సూచించారు. కూరగాయలు అమ్మే వ్యాపారులు, పళ్ళు అమ్మే వారు, రోడ్డు పై వ్యాపారాలు చేసే వారితో మాట్లాడి వారికి అవసరమైన షాపులు కేటాయించి సమీకృత మార్కెట్ ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సురవరం సాహితీ కళాభవన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అందులో అవసరమైన ఫర్నిచర్, ఇతర సదుపాయాల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీర్ మల్లయ్య, ఇతర అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తువులను త్వరగా పంపిణీ చేయాలి



వనపర్తి జిల్లా జూలై 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తులను త్వరగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన రెండవ జత ఏకరూప దుస్తులు, అమ్మ ఆదర్శ పాటశాల పనుల పై సమీక్ష నిర్వహించారు. మొదటి జత ఏకరూప దుస్తులు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి చేరినాయా అని అధికారులను ప్రశ్నించారు. మొదటి జత దుస్తులు అందరికీ చేరాయని, రెండవ జత దుస్తులు ఒకటి రెండు మండలాలు తప్ప దాదాపు శాతం కుట్టించడం పూర్తి చేసి పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సమాధానం ఇచ్చారు. వెంటనే ప్రతి విద్యార్థికి రెండవ జత ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అమ్మ ఆదర్శ పాటశాల పనుల పై సమీక్ష

అమ్మ ఆదర్శ పాటశాల కింద కొన్ని మిగిలిపోయిన పాఠశాలలో పనులను త్వరగా పూర్తి చేయాలని, వందశాతం పూర్తి అయిన వాటికి బిల్లులు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, ఆర్డీవో పద్మావతి, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు శాఖ ఇంజనీర్లు, ఆయా సంక్షేమ శాఖల అధికారులు, మండల విద్యా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 31 kmm పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత: పోలీస్ కమిషనర్

### పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత: సి.పి సునీల్ దత్



ఖమ్మం బ్యూరో, జూలై31(విజన్ ఆంధ్ర): పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనరేట్ లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన వసతి గదులను పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. విధినిర్వహణలో భాగంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వచ్చే సమయంలో సిబ్బంది తమకు విశ్రాంతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టి తీసుకవచ్చిన నేపథ్యంలో విశ్రాంతి గదులను నిర్మించడం జరిగిందని తెలిపారు. 24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా బెడ్స్ తో కూడిన విశ్రాంతి గదులు నిర్మించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పోలీస్ సిబ్బందికి అవసరమైనా మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు తిసుకోవడం జరుగుతుందన్నారు. విధినిర్వహణలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఇటీవల పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్, హెూంగార్డు కార్యాలయం, క్లూస్ టీమ్ కార్యాలయం సందర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) విజయబాబు, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సురేష్, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.



## పౌర హక్కుల దినోత్సవం విజయవంతం

నర్సాపూర్ టౌన్ జులై 31 విజన్ ఆంధ్ర న్యూస్ : నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పుష్పరాజ్‌తో పాటు రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో రెండు గ్లాసుల విధానాన్ని తొలగించాలని, కుల మతాల కతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. కులం పేరుతో దూషించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రుణమాఫీతో నేలకొండపల్లి రైతు వేదిక వద్ద సంబరాలు

నేలకొండపల్లి జూలై 31విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత లక్షన్నర రుణమాఫీ చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులుపాలాభిషేకం చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. రేవంత్ రెడ్డి మంత్రి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూడి రమేష్. నెలకొండపల్లి ఎంపీటీసీ మెంబర్ బొడ్డు బొందయ్య. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు. వేగినాటి నరసయ్య. ఖమ్మం జిల్లా ఆశుగణాభివృద్ధిసంస్థ చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరావు. లిక్కి వీరబాబు. పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రి పోతులఅంజని. కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు నోసిన లక్ష్మయ్య. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు. సీత రాములు నాగేశ్వరావు. తదితరులుపాల్గొన్నారు.

## రోడ్లపై నాట్లు వేసి సిపిఎం నిరసన



కారేపల్లి,జులై 31(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని పాటిమీదగుంపు గ్రామంలో ఉన్న అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయాలని,కొత్త సిసి రోడ్లు వేయాలని కోరుతూ సిపిఎం పార్టీ పాటిమీదగుంపు గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అంతర్గత రహదారులను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ గత,ప్రస్తుత ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నామని,కేవలం మాటలే తప్ప చేతలు లేవని విమర్శించారు. గ్రామాలలో అంతర్గత రోడ్డు సరిగా లేనందున సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని,వెంటనే ప్రభుత్వం గ్రామాలలో నాణ్యమైన అంతర్గత రోడ్లను వేయాలని డిమాండ్ చేశారు. పరిశీలించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర,మండల కమిటీ సభ్యురాలు సురబాక ధనమ్మ,శాఖ కార్యదర్శి సూరపాక సర్వయ్య, బచ్చల వెంకన్న,అజ్మీర శోభన్ బాబు ఉన్నారు. ఈ నాటు వేసే కార్యక్రమంలో గ్రామ ప్రజలు సురబాక సుస్మిత,బచ్చల బుజ్జమ్మ,మోహన్ బాబు, గుమ్మడి వెంకట నరసమ్మ,అనసూయ,కోటమ్మ, పూనెం ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యా సేవా పురస్కారాన్ని అందుకున్న బొడ్డు బాబురావు

నేలకొండపల్లి జూలై 31(విజన్ ఆంధ్ర )ప్రతినిధి : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లోని టౌన్ హాల్ లో స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్, ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యా సేవా పురస్కారాన్ని ఆర్గనైజేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ భీమపంగు విజయ చేతుల మీదుగా విద్యా సేవా రంగంలో బాబురావు అవార్డును బుధవారం. ఆర్గనైజేషన్ మూడో వార్షికోత్సవ సందర్భంగా ఈ అవార్డు వరించింది. బాబురావు ను ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు బత్తిని సుగుణ, ఉపాధ్యక్షురాలు ఊటుకూరి రాణి, కోశాధికారి కనుకుంట్ల జానకమ్మ, ప్రధాన కార్యదర్శి దుగ్గి అనిత, సహాయ కార్యదర్శి చల్లా గీత, పలువురు శాలువాతో సన్మానించారు. బాబురావు మాట్లాడుతూ గతంలో సామాజిక సేవలు అందించినందుకు గాను డాక్టర్ రంజాన్ బాబు డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్, గుంటూరు వారి చేతుల మీదుగా ఉత్తమ సామాజిక సేవ పురస్కారాన్ని అందుకున్నట్లు తెలియజేశారు. ఇప్పుడు అనేకమంది విద్యార్థిని విద్యార్థులను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, నవోదయ, కోరుకొండ సైనిక్ స్కూల్స్ నందు చేర్పించినందుకుగాను



స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ వారి చేతుల మీదుగా ఉత్తమ విద్యాసేవ పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని బాబురావు చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సిబ్బంది, నేలకొండపల్లి గౌతమబుద్ధ ఫౌండేషన్, ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు, సేవ్ అండ్ మదర్ ఫౌండేషన్, ఖమ్మం వ్యవస్థాపకులు షేక్ అసఫ్ అలీ, సూర్యాపేట జిల్లా ఆంధ్ర ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా కళావైభవం నాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు మేడగం పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పూనెం లింగన్న ఆశయాలను కొనసాగిద్దాం

**-సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై. ప్రకాష్**



జహీరాబాద్ జూన్ 06 (విజన్ఆంధ్ర) : జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గురువారం నిర్వహించిన శని జయంతి ఉత్సవాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హాజరయ్యారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శనీశ్వర స్వామి వారికి తైలాభిషేకం,వజ్ర కవచముల మంత్ర యజ్ఞం పూర్ణహుతిలో పాల్గొన్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వర స్వామి పూలమాల శాలలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దత్త గిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఉదయం స్వామివారికి నిత్య పూజలతో పాటు సహస్ర తిల తైలా గట్టాభిషేకం, శనేశ్వర హెూమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు, అధికారులు శనీశ్వర స్వామి జయంతి సందర్భంగా శనీశ్వర స్వామి వారికి నాయకులు మాజీ మంత్రి గీతారెడ్డి, గాలి అనిల్ కుమార్, దేవేందర్ రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, హనుమంతరావు పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, నరేష్, రఘు, రాంపూర్ ప్రకాశం, అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి జి.పద్మజ రాణి, డి.ఆర్.డి.ఓ జ్యోతి. నిమ్జ్ ప్రత్యేక అధికారి, నాగలక్ష్మి, స్థానిక ఎంపీడీవో సుధాకర్, ఏపీవో రాజ్ కుమార్, తదితరులు హాజరై పూజలు నిర్వహించారు.

## సాగర్ జలాలను వెంటనే విడుదల చేయాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్**

నేలకొండపల్లి జూలై 30 (విజన్ ఆంధ్ర) ప్రతినిధి :ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం డ్యాం ద్వారా నాగార్జునసాగర్ జలాసానికి నీరు చేరుతున్నందున నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాలలో రైతులు వానాకాలం పంటలు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం తక్షణమే సాగర్ ఎడమ కాలువ, పాలేరు పాత కాలువ ద్వారా సాగర్ జలాలను విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో తెలంగాణ రైతు సంఘం సమావేశం మారుతి కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయన్న వాతావరణ శాఖ ప్రకటనలతో ఇప్పటికే మండల వ్యాప్తంగా చాలామంది రైతులు వరినార్లు కూడా పోశారన్నారు. మరి కొంతమంది రైతులు నారుమడులు సిద్ధం చేసుకుంటున్నారన్నారు. ముందస్తుగా వరినారులు పోసిన రైతులు నారుమడులు పెరిగిపోతుండడంతో సాగర్ జలాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కురుస్తున్న వర్షాలతో జలాశయాలలో పూర్తిస్థాయిలో నీరు చేరుతుండడంతో ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి విడుదలలో జాప్యం లేకుండా చూడాలన్నారు. రైతు రుణమాఫీలో ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ అందజేయాలన్నారు. కొన్ని బ్యాంకులు రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసేందుకు మిగతా



బ్యాంకులలో అప్పులు లేనట్లుగా నోడ్యూ సర్టిఫికెట్ తీసుకురమ్మని ఇబ్బందులకు గురి చేయటం సరైనది కాదన్నారు. రెండు లక్షల లోపు రుణం ఎన్ని బ్యాంకుల్లో ఉన్న ఆయా రైతులందరికీ రుణమాఫీ అందజేయాలన్నారు. రుణమాఫీ పథకం అమలు చేయడంలో సాంకేతిక కారణాల సాకుతో జాప్యం చేయకుండా సంబంధిత బ్యాంకు సిబ్బంది అధికారులే సమస్యను పరిష్కరించాలన్నారు. ఆగస్టు 15 నాటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ పథకాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయం నిధులను కూడా తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, రాసాల కనకయ్య, కట్టెకోల వెంకన్న, ఆలగడప అంజయ్య, బలుసు హనుమంతరావు, చింతలపాటి భాస్కర్, గురజాల వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కావెంజర్లు లేక.. గురుశిష్యుల అవస్థలు



## పనులన్నీ స్టూడెంట్ హెల్ప్ తో టీచర్స్ నిర్వహణ. స్కూళ్లలో స్కావెంజర్లను పునరుద్ధరించాలి



నెల్లికుదురు జులై 31(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించకపోవడంతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారింది.ఓవైపు ఉపాధ్యాయుల కొరత మూలంగా పాఠశాలలు సతమతమవుతున్నాయి.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత,హైస్కూల్లలో స్కావెంజర్లు లేక అవస్థలు పడుతున్నారు.స్కావెంజర్ల వ్యవస్థను గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చి,కేవలం నెలకు రూ.2,500 చొప్పున ప్రభుత్వం ఏమాత్రం సరిపోని భృతి ఇస్తూ వారిని నియమించింది, కరోనా సమయంలో పాఠశాలలను మూసివేసి ఓపెన్ అయిన తర్వాత మళ్లీ స్కావెంజర్లను తీసుకోలేదు.దీంతో వారు పాఠశాలలకు చేసే సేవలు నిలిచిపోయాయి. స్కావెంజర్లతో పాటు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పలు ప్రజా సంఘాలు, విద్యార్థి యూనియన్లు ఎన్ని మార్లు స్కావెంజర్లను నియమించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో స్కావెంజర్ల వ్యవస్థ రద్దయినట్లే భావించాల్సి వచ్చింది.మళ్లీ పునర్ నియామకం చేయలేదు.ప్రస్తుత కొత్త ప్రభుత్వం కూడా స్కావెంజర్ల పునర్ నియామకం చేపట్టలేదు.దీంతో పాఠశాలల నిర్వహణ ఉపాధ్యాయులకు విద్యార్థులకు సంకటంగా మారింది. ఉపాధ్యాయులు విద్యార్థుల సహకారంతో ఉదయం వేళ పాఠశాలల గేట్లు,తరగతి గదుల తాళాలు తీయడం, కిటికీ తలుపులు ఓపెన్ చేయడం, క్లాస్ రూమ్ లు ఊడ్చుకోవడం,మంచినీరు తదితర అవసరాలను సమకూర్చుకోవడం,సాయంత్రం వేళ కిటికీలు డోర్లు పెట్టడం. తరగతి గదులు,గేట్లకు తాళాలు వేయడం చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ సైతం విద్యార్థుల సహకారంతో ఉపాధ్యాయులు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ,పాఠశాల పాలనా సంబంధిత పనులు చేసుకుంటూ, మరోవైపు పారిశుద్ధ్య నిర్వహణ తదితర పనులను కూడా ఉపాధ్యాయులే చేసుకోవడం వారికి కష్టంగా మారింది.

### స్కావెంజర్ల వ్యవస్థ పునరుద్ధరించాలి..

పాఠశాలల్లో పరిశుభ్రత పనుల తో పాటు మొక్కల సంరక్షణ, బడుల పరిరక్షణ కోసం ప్రతి పాఠశాలకు స్కావెంజర్లు ఉండాల్సిందే. గత ప్రభుత్వం తరహాలో రూ.2,500 కాకుండా కనీస వేతనం చట్టం ప్రకారం వేతనాలు చెల్లిస్తూ స్కావెంజర్ల వ్యవస్థను పునరుద్ధరించాలి.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి పలు రకాల వసతులు సమకూర్చుతామని చెబుతున్నప్పటికీ, పాఠశాలలు ప్రారంభమై రెండు మాసాలు కావస్తున్నప్పటికీ కనీస అవసరాల కోసం స్కావెంజర్లను నియమించకపోవడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు.ఇప్పటికైనా ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు విద్యాభిలాషులు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నాయి.

(-సీనియర్ జర్నలిస్టు పంజాల వాసుదేవ )



## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన

కేసముద్రం, జులై 31(విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పర్యవేక్షణలో కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం విలేజ్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్.ఐ మురళీధర్ రాజ్, సిబ్బందితో కలిసి నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గుడంబ, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినా 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని, తల్లి దండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీసుల తరపున అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ మూఢ నమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలుపాలని లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం.....మల్లు నాగార్జున రెడ్డి.



కేంద్ర బడ్జెట్లో తెలంగాణను విస్మరించారని పూర్తిగా అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. బడ్జెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం కు అన్యాయం చేసిందని చెప్పారు. బుధవారం హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన సమావేశం సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డి హాజరై మాట్లాడుతూ... కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. అయినా బిజెపి ఎంపీలు నోరు మెదపలేదని రాష్ట్ర ప్రజలకు వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు అన్యాయం చేసిన బిజెపిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీయడంతో పాటు నిధులు కోసం ఒత్తిడి పెంచాలని, ప్రజా వ్యతిరేక విధానాల్లో బిజెపిపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండాలన్నారు. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన పోరాటాల్లో తాము సహకరిస్తామని తెలిపారు .రాష్ట్రంలో దేశవ్యాప్తంగా పెరుగుతున్న మతత్వ బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని , ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాటాలు ఉధృతం చేయాలని , రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు చెబితే ఉపయోగం లేదని ,ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా హామీలు అమలు చేయాలని, ఖరీఫ్ సీజన్ కు ఎటువంటి షరతులు లేకుండా రైతు భరోసా పెట్టుబడి ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె .వెంకటరెడ్డి ,దుగ్గి. బ్రహ్మం, వట్టెపు. సైదులు, చినపొంగు నరసయ్య మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం, శ్రీను జక్కుల వెంకటేశ్వర్లు, పిన్నపురెడ్డి, వెంకటరెడ్డి పంగా ,ఎంకటి తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత రైతుల రుణమాఫీపై హర్షం

### -మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్

పినపాక ఆర్ సీ,జూలై31(విజన్ఆంధ్ర):ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని, రెండో విడత రైతుల రుణమాఫీ పై మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్లో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2 లక్షలు ఏకకాలంలోనే రుణమాఫీ చేసి రైతుల రుణ ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నారని, తెలంగాణలోని చారిత్రాత్మకమైన ఈ రైతు రుణమాఫీ కార్యక్రమం గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని రైతును రాజు చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు పోతుందన్నారు. రూ. లక్ష రుణాలు ఉన్న రైతులకు రుణ నిధులు ఖాతాలో నేరుగా జమవుతున్నాయని, రెండో విడతలో 1.50 లక్ష లోపు రుణాలు ఉన్న రైతుల ఖాతాలో జమ అయ్యాయని, ఆగస్టు 15 లోపు రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ మాఫీ చేస్తున్నారన్నారు. రైతులకు విడతల వారీగా రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షాన నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఏపీ మంత్రి లోకేష్ ను కలిసిన తాతా మాధవిలత



బూర్గంపహాడ్,జూలై31(విజన్ఆంధ్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని పినపాక టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాతా మాధవి లత ఉండవల్లి వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో టిడిపికి పూర్వవైభవం వస్తుందని ఆయన అన్నట్లు ఆమె తెలిపారు.వారితో పాటు ఎస్ ఎస్ రెడ్డి ఉన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం

## ఆగస్టు 20లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తీర్మానం



ఖమ్మం, జూలై31(విజన్ ఆంధ్ర): కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణపై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్ , మోతారపు సుధాకర్ , పిచ్చయ్య , మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి , అయితం రాజు డాక్టర్ సుధాకర్ , ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్ , వి. సత్యనారాయణ , కె. లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, జూలై 31(విజన్ ఆంధ్ర): రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించెప్పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, దరఖాస్తు పెట్టే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని అన్నారు. ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం సాయంత్రం శాఖల వారిగా దరఖాస్తుల పరిష్కారం పై నివేదిక సమర్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగొద్దని కలెక్టర్ అన్నారు. ఎస్టీ, ఎస్సి, మానవ హక్కుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమీషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు జారీచేసే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణల దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా జారీ అయ్యేలా చూడాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగులు లేకుండా వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, ప్రభుత్వ భూమి అని నామసూచికల ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల భూముల విషయమై ఇరిగేషన్, రెవిన్యూ, గూగుల్ మ్యాపులు సరిచూసుకొని భూముల ఆక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# 31kmm ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## రోటరీ నగర్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

## విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, జూలై 31(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు, సద్వినియోగం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, స్థానిక రోటరీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి, బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చారా, పాఠ్య పుస్తకాలు అందించారా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, కనీస వసతులు పరిశీలించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి చదవడంతో పాటు, క్రీడలు, వ్యాయామం అవసరమని గుర్తించిన కలెక్టర్, పిల్లలకు పాఠశాలలో సరైన గ్రౌండ్ లేదని గ్రహించారు. పాఠశాల ప్రక్కనే వీధి వ్యాపారుల ప్రాంగణం ఉపయోగంలో లేక ఖాళీగా ఉండడంతో, పాఠశాల విద్యార్థులకు అట్టి వీధి వ్యాపారుల ప్రాంగణంలో క్రీడా సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించి, రోటరీ నగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడల కోసం ఏర్పాట్లకు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, పాఠశాల హెచ్ఎం పి. పద్మ, ఉపాధ్యాయులు డివి. నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# రైతు భీమాకు దరఖాస్తు చేసుకోండి

## -కాంగ్రెస్ నాయకులు గుగులోత్ శ్రీను నాయక్



కారేపల్లి, జులై 31(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండలంలో జూన్ 28 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చిన వారు,ఇంత వరకు కూడా రైతు భీమా నమోదు చేసుకోని రైతులు,రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని,వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీను నాయక్ సూచించారు. కారేపల్లి మండలం పాత కమలాపురం చిమ్నా తండాలో బుధవారం ఆయన మాట్లాడుతూ గతంలో భీమా చేసుకున్న రైతులు భీమాలో మార్పులు, చేర్పులు,లేదా నామిని మార్పుల లాంటివి ఏమైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తు ఫారం తో పాటు రైతు పట్టాదారు పాస్ పుస్తకం,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డుజీరాక్స్ కాపీలను జతపరచాలన్నారు.

18 నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా నమోదు చేసుకోవాలనీ, దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్ట్ 4 చివరి తేదీ అన్నారు.ఇంకా రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని శ్రీను నాయక్ కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## - తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య

## - ఇండస్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో యాంటీ డ్రగ్స్?? అవగాహన కార్యక్రమం

చేవెళ్ల, జూలై 31 (విజన్ ఆంధ్ర): డ్రగ్స్ రహిత సమాజ నిర్మానానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల పరిధి కొండకల్ గ్రామ సమీపంలోని ఇండస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో యాంటి డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సందీప్ శాండిల్య హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, వీటి నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనించాలన్నారు. మత్తుకు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సదుద్దేశంతో వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, నరాలు, గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో యువతీ యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మాటలు విని బాగా చదువుతూ ముందుకెళ్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మాదకద్రవ్యాల విషయంలో ఎంత పెద్ద వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా టోల్ ఫ్రీ నెంబర్ 8712671111కు కాల్ చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, బాధితులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే దిశగా ముందుకు సాగుతామన్నారు. ఉపన్యాసం, పెయింటింగ్‌లలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇండస్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ కమిటీ విద్యార్థులకు సందీప్ శ్యాడిల్య బ్యాడ్జీలను అందజేశారు.

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీలు సుబ్బరామిరెడ్డి, ధర్మారెడ్డి, సీఐలు గోపి, శ్రీనివాస్ రావు, పాఠశాల పిన్సిపాల్ ఫరీదా ఫ్రాజ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక బక్షి, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ బాలకృష్ణ మూర్తి, చిప్పాడ, ఫెసిలిటీ మేనేజర్ సలిన్ ఖాన్, అకౌంట్స్ మేనేజర్ మహేష్, కార్యాచరణ సమన్వయకర్త పుష్పిత బాలకృష్ణ, మోకిల సీఐ వీరబాబు, ఎస్ఐ కోటేశ్వరరావు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య రంగానికి రమణమూర్తి సేవలు అమోఘం



## ఘనంగా పదవీ విరమణ వేడుకలు...

బూర్గంపహాడ్,జూలై 31(విజన్ఆంధ్ర): వైద్య రంగానికి రమణమూర్తి సేవలు అమోఘమని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు అన్నారు. హెల్త్ సూపర్వైజర్ గా ఉద్యోగం బుధవారం పదవి విరమణ పొందుతున్న రమణమూర్తి వేడుకల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా ప్రజల మన్నలు పొంది నిరంతరం ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమనే విధంగా సేవలందించడం ఆయనకు ఆయనే చాటి అని అన్నారు. 2020 సంవత్సరం నాడు వచ్చిన కరోనా ప్రళయం, 2022 సంవత్సరంలో ఉప్పెన లాగా వచ్చిన గోదావరి ప్రళయం కాలంలో వయసు సహకరించకపోయిన నిరంతరం ఉద్యోగ ధర్మానికి న్యాయం చేస్తూ ప్రజల ప్రాణాలు కోసం వైద్యం అందించడంలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. పదవి విరమణ పొందుతున్న సందర్భంలో ఎలాంటి మచ్చ లేకుండా విరమణ పొందటం గొప్ప వరమని పేర్కొన్నారు. పదవి కాలంలో కష్ట సుఖాలు, ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలు, ఉద్యోగస్తుల మధ్య సమస్యలు ఇలా ఎన్నొచ్చినా ఏటికి భయపడకుండా నిలబడి వైద్య సేవలు అందించడం ఆయనకే సాధ్యమన్నారు. ఎన్నో రోగాలను మాటలతో మందు చేస్తూ ధైర్యాన్ని మనసులో నింపి నయం చేసిన గొప్ప వైద్య సేవకుడు అని కొనియాడారు. అనంతరం చేయూత ట్రస్ట్ వారు, వైద్య సిబ్బంది, జిల్లా వైద్య శాఖ అధికారులు, కుటుంబ సభ్యులు బంధువులు , ఆత్మబంధువులు, స్నేహితులు కలిపి రమణమూర్తి ఆయన సతీమణి సరస్వతి దంపతులను పూలమాలవేసి శాలువాలు కప్పి మెమెంటోలు అందించి ఘనంగా సన్మానం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆయన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా రమణమూర్తి మంచితనాన్ని గుర్తు చేస్తూ మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. పదవి విరమణ పొందుతున్న రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బంజరు గ్రామం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన నాటి నుండి నేటి వరకు వైద్యశాల డాక్టర్లు, వివిధ అధికారులు, ఏఎన్ఎంలు ,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, చేయూత ట్రస్ట్ వారు అందరి సహాయ సహకారంతో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ పొందటం చాలా ఆనందంగా ఉందన్నారు. పదవి విరమణ పొందిన పలువురికి సహాయం అందించడంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ఆఫీసర్ స్పందన, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, చేయూత ట్రస్టు వారు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



## వివాదాస్పద ఆరోపణల మధ్యలో తహశీల్దార్ పదవి విరమణ

జహీరాబాద్ జులై 31 (విజన్ఆంధ్ర) : జహీరాబాద్ పట్టణ సమీపంలోని పస్తాపూర్ ఎస్వీ కన్వర్షన్ బుధవారం తేది 31/7/2024 ఝరాసంగం తహశీల్దార్ వివాదాస్పద ఆరోపణల మధ్య పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. సంగం కె గ్రామానికి చెందిన బాధితులు ఒకేసారి జహీరాబాద్ ఆర్డిఓ సమక్షంలో తాసిల్దార్, ఉప తాసిల్దార్, ఆర్.ఐ లను నిలదీశారు. ఈ సందర్భంగా డా. పెద్ద గొల్ల నారాయణ మాట్లాడుతూ... సంగం (కె) గ్రామంలో సర్వే నెం 47 ను దాదాపు 39 సంవత్సరాలుగా ప్రోబిట్(నిషేదిత భూమి వుంది) గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రదేశాన్ని రెవెన్యూ అధికారులు అక్రమంగా ప్రోబిట్ నుండి తొలగించి ధరణి పోర్టల్ లో ఎక్కించారని ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. జహీరాబాద్ ఆర్డిఓ, తాసిల్దార్ లకు ఎన్ని సార్లు మోర పెట్టుకోన స్పందించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఇండ్ల స్థలాలని, ఇండ్లకు రక్షణ కల్పించాలని, విచారించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి కోరుతున్నాము అని అన్నారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని ఝరాసంగం కార్యాలయంపై ప్రత్యేక నిఘ ఉంచాలని, అక్రమాలకు పాలు పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక తాజా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్ డిమాండ్ చేశారు.

# లక్ష్మీదేవిపల్లి సేవాలాల్ సేన మండల అధ్యక్షులుగా బోడ బాలు నాయక్



కొత్తగూడెం ఆర్సీ, జూలై 31(విజన్ ఆంధ్ర): లక్ష్మీదేవి పల్లి మండలం కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శిలు లావుడియా వెంకటేష్ నాయక్, గుగులోతు బద్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని మండల కమిటీలను నియమించాలన్న పిలుపు మేరకు బుధవారం

లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

మండల అధ్యక్షులుగా బోడ బాలు నాయక్, ఉపాధ్యక్షులుగా బోడ రవి నాయక్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రాజు నాయక్, అధికార ప్రతినిధిగా రమేష్ నాయక్ నియమించడం జరిగింది. అనంతరం వారికి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు. ఆగస్టు 9న శుక్రవారం నాడు హైదరాబాద్ సరూర్ నగర్ లో బాబు జాగ్జీవన్ రామ్ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జిల్లా కమిటీ నాయకులు మరియు మండల కమిటీ నాయకులు అలాగే అనుబంధ కమిటీ నాయకులు శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు కళాకారులు గురువులు జాతి మనుగడ సాధనె లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని, గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడూ వెంట ఉంటదని అన్నారు.

మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, రాజు రవి ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంపు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం అంతే రాంబాబు



(విజన్ ఆంధ్ర )జూలై 31: మెదక్ ఈ రోజు జిల్లా కేంద్రములో గల ఐబి గెస్ట్ హౌస్ లో వి హెచ్ పి ఎస్ జిల్లా సదస్సు జిల్లా ఇంచార్జీ బాషపల్లి పాండు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వి హెచ్ పి ఎస్ జాతీయ కోర్ కమిటి వైస్ చైర్మెన్ అందె రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య పాల్గొని మాట్లాడుతూ ఆసరా పించన్ల పెంపు కోసం త్వరలో చలో హైద్రాబాద్ పిలుపు ఉంటుంది కాబట్టి గ్రామ గ్రామ వికలాంగులను చైతన్యం చేసి నియొజకవర్గ సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్దం చేయడానికి సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో ఎం ఏస్ పి జిల్లా అధ్యక్షులు ఉశనగళ్ళ మురళి, జిల్లా మహిళ కన్వీనర్ గంగా, జిల్లా కో ఇంచార్జీలు బూమయ్య, కుమార్, క్రిష్ణ, శంకర్, గణేష్, నసీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించొద్దు

- టీచర్ల,అటెండర్ ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది.
- శాసనమండలిలో విద్య,వైద్యంపై గళం విప్పిన ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి



నందిగామ:జులై 31(విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలో టీచర్ల ,అటెండర్ ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని,ప్రభుత్వం వెంటనే సాధ్యమైనంత త్వరగా టీచర్లను భర్తీ చేయాలని,కనీసం విద్యా వాలంటీర్ల నైన పెట్టి విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించకుండ చూడాలని మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో టీచర్లను భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల చదువులు కుంటు పడుతున్నాయని, పాఠశాలల్లో అటెండర్లు లేక, ఉన్నవారికి సక్రమంగా జీతాలు ఇవ్వక దారుణంగా తయారయిందని పేర్కొన్నారు.అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్స్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,ఉద్యోగుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చేవెళ్ల,జూలై 31 (విజన్ ఆంధ్ర): 1991-96 సంవత్సరంలో చన్వెల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు దాదాపు 33 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. బుధవారం చేవెళ్ల మండలంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి జ్ఞాపికలు అందజేసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి పాత తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.



# అభివృద్ధి జరిగేనా..?

**-వెక్కిరిస్తున్న గ్రామపంచాయతీ పాలన**
**-నిలిచిన కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు**
**-సొంతంగా ఖర్చు పెట్టుకుంటున్న కార్యదర్శులు**
**రెండేండ్లుగా నిధులు కటకట...**

*పంచాయతీల ప్రత్యేక పాలన వెక్కిరిస్తుంది. నిధులు లేకపోవడంతో పనులు సాగడం లేదు. నిర్వహణ భారంగా మారింది. అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన ఆర్థిక సంవత్సరం నిధులు నెలలు తరబడి విడుదల కాకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి.*



బూర్గంపహాడ్,జూలై31(విజన్ఆంధ్ర): 2023 నవంబర్ నుంచి కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు విడుదల కావడం లేదు. ఈ నిధులు మూడు నెలలకు ఒకసారి మంజూరు కావాలి. 9 నెలలుగా విడుదల చేయలేదు. పెద్ద గ్రామ పంచాయతీలకు రూ.20 లక్షలు నుంచి 30 లక్షల వరకు చిన్న గ్రామపంచాయతీలకు రూ. పది లక్షల నుంచి పదిహేను లక్షల వరకు పెండింగ్లో ఉన్నాయి. ఇక్కడ రాష్ట్రం నుంచి రావాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు అయితే 2022 అక్టోబర్ నుంచి రావడం లేదు. రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదు. దీంతో అభివృద్ధి పనులు జరగడం లేదు.కొన్ని నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల కాకపోవడంతో విద్యుత్ బిల్లులు, కార్మికుల వేతనాలు, వీధి దీపాలు, ట్రాక్టర్ డీజిల్, తాగునీరు మోటర్ మరమ్మతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పెద్ద గ్రామ పంచాయతీల వారికి వస్తున్న కొంత ఆదాయంతో అభివృద్ధి నిర్వహణ పనులు చేపడుతున్నాయి. చిన్న గ్రామపంచాయతీలో మాత్రం ఎలాంటి పనులు సాగడం లేదు. బిల్లులు చెల్లింపు కార్మికుల వేతనాల చెల్లింపుతో పాటు గ్రామాలలో అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రజలకు కనీసం జావాబుదారీగా వ్యవహరించలేని పరిస్థితి నెలకొంది. బదిలీలు అయితే ఏమిటో...

ప్రస్తుతం నిధుల లేమితో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందుల మధ్య పంచాయతీలో పనులు చేపడుతున్నారు. కొన్ని గ్రామాలలో చిన్న చిన్న అవసరాలను తీర్చేందుకు కార్యదర్శులు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్న పరిస్థితి నెలకొనట్టు సమాచారం. తాగునీరు సరఫరా, వీధి దీపాలు నిర్వహణ విషయంలో కార్యదర్శులు తమ సొంత డబ్బులు ఖర్చు పెడుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఉన్నత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాల మేరకు పరిశుభ్రత పనుల నిర్వహణ భారం కార్యదర్శులపై పడుతుంది. ఇటీవల ప్రభుత్వం ఉద్యోగుల సాధారణ బదిలీలకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో తాము బదిలీలపై వెళ్తే ఇప్పటివరకు అప్పుచేసి పెట్టిన ఖర్చు సొంతంగా చేసిన డబ్బుల పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో పరిశుభ్రత నిర్వహణ పంచాయతీలకు భారంగా మారింది. ఉన్నత అధికారులు స్పందించి పంచాయతీలకు నిధులు మంజూరు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# రద్దీ దృష్ట్యా సింగరేణి స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలి..

**ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ వినతిపత్రం**
**అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



వినపాక ఆర్ సీ,జూలై31(విజన్ఆంధ్ర): మణుగూరు ఏరియా పివి కాలనీ సింగరేణి పాఠశాలకు విద్యార్థిని విద్యార్థుల పెరుగుతున్న రద్దీ రీత్యా స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు బుధవారం నాడు ఏరియా ఎస్ఓటు జి ఎం డి. శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసినట్లు బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలకు సెంట్రల్ సిలబస్ ప్రవేశపెడుతున్నారన్న సీఎండి బలరాం హామీ సింగరేణి పాఠశాలలకు ఉన్న పేరు ప్రఖ్యాతులు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్ల నేపథ్యం పివి కాలనీ సింగరేణి పాఠశాలకు విద్యార్థిని విద్యార్థుల చేరికలు రద్దీ పెరగటంతో పాటు సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా శ్రీ సత్య సాయి చెవిటి మూగ పాఠశాల విద్యార్థుల రాకపోకలకు కూడా ఈ బస్సులే ఆధారం అని దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన బస్సులు సరిపోవటం లేదని అదనంగా మరి కొన్ని బస్సులు పెంచాలని కోరారు. అలాగే వీరినంత త్వరగా వీలైనంత త్వరగా సెంట్రల్ సిలబస్ పాఠ్యాంశాలు బోధన ప్రారంభించాలని క్రీడలు కళలలో నేటి బాలలే రేపటి పౌరులని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని అంశాలలో పాఠశాల పై సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ పర్యవేక్షణ ఉండాలని ఆయన కోరారు తమ విజ్ఞప్తిని మన్నించి సకాలంలో బస్సులు ప్రారంభించినందుకు సింగరేణి యాజమాన్యానికి ఏరియా జిఎంకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల దాడిలో చనిపోయిన అల్లూరి విష్ణు తల్లిదండ్రులను పరామర్శ

**నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన.**
**గద్దల రమేష్, మాదిగ జేపీసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు**
**మాదిగ జేపిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు.**



కొత్తగూడెం ఆర్సీ, జూలై 31(విజన్ ఆంధ్ర): పాల్వంచ మండల పరిధిలోనీ యానంబైలు గ్రామానికి చెందిన ఇటీవల విద్యార్థుల దాడిలో ప్రాణాలు కోల్పోయి మృతిచెందిన దళిత మాదిగ వర్గానికి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లూరి విష్ణు కుటుంబాన్ని పరమార్శించిన మాదిగ జేపిసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు. ఈ సందర్భంగా బుధవారం నాడు వారు మాట్లాడుతూ డిగ్రీ చదివి కుటుంభానికి ఆసరాగా ఉ ంటాడని అనుకున్న ఆ నిరుపేద తల్లిదండ్రులు, కుమారునిపై,తోటి విద్యార్థులు చేసిన దాడిలో చనిపోయిన విషయాన్ని జీర్ణించుకోలేని స్థితిలో తల్లిదండ్రులు వారి బాధ అత్యంత హృదయ వికారంగా ఉన్నదని తెలిపినారు. ఆ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, 50 లక్షల ఆర్థిక సహాయం చేసి కుటుంబాని ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిందుతులని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మాదిగ జేపీసీ అండగా ఉంటుందని వాళ్లకు భరోసా కల్పించారు.

# వికలాంగుల పెన్షన్ పెంపు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం అందే రాంబాబు




(విజన్ ఆంధ్ర )జూలై 31: మెదక్ ఈ రోజు జిల్లా కేంద్రములో గల ఐబి గెస్ట్ హౌస్ లో వి హెచ్ పి ఏస్ జిల్లా సదస్సు జిల్లా ఇంచార్జీ బాషపల్లి పాండు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అథితిగా వి హెచ్ పి ఏస్ జాతీయ కోర్ కమిటి వైస్ చైర్మెన్ అందె రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య పాల్గొని మాట్లాడుతూ ఆసరా పించన్ల పెంపు కోసం త్వరలో చలో హైద్రాబాద్ పిలుపు ఉంటుంది కాబట్టి గ్రామ గ్రామ వికలాంగులను చైతన్యం చేసి నియొజకవర్గ సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి సిద్దంగా ఉ ండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో ఎం ఏస్ పి జిల్లా అధ్యక్షులు ఉశనగళ్ళ మురళి, జిల్లా మహిళ కన్వీనర్ గంగా, జిల్లా కో ఇంచార్జీలు బూమయ్య, కుమార్, క్రిష్ణ, శంకర్, గణేష్, నసీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి కావ్య**



చేవెళ్ల,జూలై 31 (విజన్ ఆంధ్ర): అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి కావ్య గౌడ్ అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్‌ను చేవెళ్ల మండల కేంద్రంలోని కందవాడ గ్రామంలో ఇంటి వద్ద గృహ నిర్భంధం చేసి చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కావ్య గౌడ్ మాట్లాడుతూ... ఇలాంటి అరెస్టులకు భయపడమని, మహిళలపై జరుగుతున్న అరాచకాలను భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం

**స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి**

**కేంద్ర బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలి సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు**

**కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం చేసిన రైతు సంఘం నాయకులు**



కొత్తగూడెం అర్బన్, జూలై 31(విజన్ ఆంధ్ర): 2024-25 సంవత్సరానికి పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసేసిందని సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఆరోపించారు. రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్ను సవరించి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కె ఎస్) ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకున్నది విమర్శించారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదు, పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నది అన్నారు. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. కానీ, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించలేదని విమర్శించారు. కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలిని, ఎరువుల సబ్సిడీకి కేటాయించాల్సిన పద్దుకు కోత విధించిందిని, కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదు విమర్శించారు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదనీ సహకార రంగాన్ని బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నది అన్నారు. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదు, వడ్డీమాఫీ పథకానికి 2022-23 సంవత్సరంలో రూ.23,000ల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించింది తెలిపారు. రీసెర్చ్ కొరకు 2022-23 సంవత్సరంలో రూ.1836 కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారునీ, రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తున్నారు అన్నారు. పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారుని, ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదు విమర్శించారు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్ను కూడా నెరవేర్చలేదుని, ఉపాధిహామీ పథకానికి కోతలు పెట్టిందిని, తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూనుకోలేదుని, సాగునీటి ప్రాజెక్టులలో పాలమూరు, రంగారెడ్డితో సహా ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదుని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఇక్కడి నుండి ఎన్నికైన 8 మంది పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, రైతు సంఘం జిల్లా నాయకులు శనగారపు శ్రీనివాస్, బానోతు రంజిత్, భూక్య విజయ్, బాదావత్ శ్రీను, ప్రజాసంఘాల నాయకులు అన్నారు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, ఎస్కె లాల్ పాషా, కోమటి శ్రీనివాసరావు, సురేష్, కోటి నాగేశ్వరరావు, బావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అమానుషం

- **మాజీ మంత్రి సబితారెడ్డికి క్షమాపణలు చెప్పాలి**
- **బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరత్**



చేవెళ్ల,జూలై 31 (విజన్ ఆంధ్ర) : ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ శాసన సభలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవమానుషమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బడ్జెట్‌పై లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన సీఎం సబితారెడ్డిపై చేసిన వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు మంచిది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే వారి గొంతు క్కడం ఎంతవరకు సమంజసమన్నారు. శాసనసభను అగౌరవ పర్చేలా రేవంత్ పదజాలం ఉందని, తక్షణమే మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో సబితారెడ్డికి తగిన గౌరవం దక్కకపోవడంతోనే పార్టీ మారారని, సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్లోకి తీసుకువచ్చి వర్కింగ్ ప్రెసిడెంట్ చేసింది పట్లోళ్ల కుటుంబమే అని హితవుపలికారు. ఐదు దఫాలు ఎమ్మెల్యేగా, మూడు సార్లు మంత్రిగా ప్రజలకు సేవలందించి ఓటమెరుగని నాయకురాలు సబితారెడ్డి అని గుర్తు చేశారు. సీఎంకు సభ నియమాలు తెలియకనే ఇలా మాట్లాడుతున్నారని అన్నారు.

# దర్బార్‌బార్‌లో ఆహారం కాదు కాలకూట విషం

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బార్ అండ్ రెస్టారెంట్లు**

**కుళ్ళిన ఆహార పదార్థాలు... పట్టించుకోని అధికారులు**

**జాడే లేని పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు**

**నిబంధనలు పాటించని దర్బార్ బార్ పై చర్యలుంటాయా ?**







మేడిపల్లి,జూలై 31(విజన్ ఆంధ్ర ప్రతినిధి): మందుబాబులంతా మద్యం తాగడంలోని బిజీగా మారుతుండటంతో వాళ్లకు ఎలాంటి ఫుడ్ సర్వ్ చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి. ఇటీవల కొన్ని బార్స్ అండ్ రెస్టారెంట్స్‌లో కూడా అధికారులు దాడులు చేసి కిచెన్‌లో కుళ్లిన వంటకాలను గుర్తించారు. ఓవైపు మద్యం,మరోవైపు కుళ్లిన ఆహారంతో మందుబాబుల ఆరోగ్యం గుల్ల అవ్వడం ఖాయం. చాలా వరకు నగరంలోని బార్‌లలో ఇలాంటి దుస్థితే ఉన్నదని చెబుతున్నారు.అదే కోవకు చెందినదే ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ వివరాల్లోకి వెళితే ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో వరంగల్ ప్రధాన రహదారిలో దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించగా అక్కడ వినియోగించే ఆహారంలో కుళ్లిన ఉల్లిగడ్డలు, మసాలాలు, మాంసం, కోడిగుడ్లు తదితర వాటితో ఘుమఘుమలాడించేల వంటకాలను సర్వ్ చేస్తున్నట్లు తెలింది.ఆహార పదార్థాల తయారీలో యాజమాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ప్రాథమికంగా నిర్ధారించారు. సరైన శానిటేషన్ లేదని కూడా నోట్ చేసుకున్నారు.కిచెన్‌లోని ఆహార పదార్థాల శాంపిల్ సేకరణ చేసి హైదరాబాద్ ఫుడ్ సేఫ్టీ లాబ్‌కు పంపించారు.రిపోర్ట్స్ ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.కానీ ఈ బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకుంటారో లేదో అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు రెస్టారెంట్,హోటళ్లపై తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆహార పదార్థాలు నిల్వ ఉంచితే కఠిన చర్యలు : మేడ్చల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు**

హోటల్స్, రెస్టారెంట్స్, దాబాలలో పీపుల్స్ సేఫ్టీ అండ్ మెస్సుర్ చట్టం ప్రకారం భద్రత ప్రమాణాలు పాటించాలని, తప్పని సరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఫైర్ డిపార్ట్మెంట్ వారి భద్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. హోటల్స్, రెస్టారెంట్స్, దాబాల్లో ఆహార పదార్థాలు నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాలమాడితే అస్సలు ఉపేక్షించేది లేదన్నారు.

నిబంధనలు పాటించని దర్బార్ బార్ పై చర్యలుంటాయా ?

అపరిశుభ్ర కిచెన్లు,డస్ట్‌బిన్‌లకు మూతలు సరిగా లేకపోవడం, కిచెన్,స్టోర్‌రూమ్‌లోని ఆహార పదార్థాలపై సైతం బొద్దింకలు గుర్తించారు. ఇంత బాహాటంగా నిబంధనలను తుంగలో తొక్కిన దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం ఫుడ్ సేఫ్టీ అధికారులు కుమ్మక్కయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిబంధనలు పాటించని ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

జాడే లేని పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు

కార్పొరేషన్ పరిధిలోని దర్బార్ బార్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్న అటువైపు మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన అధికారులు గాని, సిబ్బంది గానీ చూడకపోవడం శోచనీయం. ఇకనైనా అధికారులు కళ్లు తెరవాలని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

**రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థినికి రూ 50వేల విలువ చేసే ల్యాప్ టాప్ అందజేసిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి - విద్యార్థిని బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**



సూర్యాపేట జులై 31:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన పన్నాల మహాలక్ష్మి బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి రూ 50వేల విలువ చేసే ల్యాప్ టాప్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం స్థానిక వైట్ హౌజ్ లో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద రెడ్డి విద్యార్థులకు వారి చదువులకు ఉపయోగపడేలా చేయూతనివ్వడం ఆనందంగా ఉందన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేసిన లాప్టాప్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ నిరుపేదలైన విద్యార్థిని విద్యార్థులకు తమ సంఘం ఆధ్వర్యంలో ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, సెక్రటరీ చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి, దండ వెంకట్ రెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొండేటి విజయ పాల్ రెడ్డి, ఈసీ మెంబర్లు గుత్త సోమిరెడ్డి, సూరం అనిల్ రెడ్డి, గింజల నారాయణరెడ్డి, కొనతం వెంకట రామ్ రెడ్డి, కాకి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయునికి ఘన సన్మానం




పినపాక ఆర్ సీ,జూలై31(విజన్ఆంధ్ర):అశ్వాపురం మండలంలోని జగ్గారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ప్రధాన ఉపాధ్యాయులు తిరునగరి భాస్కర సూరి ని బుధవారం భారజల కర్మాగార ఉద్యోగి,ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. ఏజెన్సీ ప్రాంతంలోని జగ్గారం పాఠశాలలో తొమ్మిదేళ్ల సుదీర్ఘ విద్యా బోధనలో అనేకమంది విద్యార్థులను పై చదువులకు పంపడంలో కీలక పాత్ర పోషించారు అని అన్నారు..ప్రభుత్వ పాఠశాలలో అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించిన కూరపాటి : హెచ్ ఎం:-

అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు తిరునగరి భాస్కర సూరి మాట్లాడుతూ తాను పనిచేస్తున్న తొమ్మిదేళ్ళ కాలంలో పాఠశాల అభివృద్ధికి హెవీ వాటర్ ప్లాంట్ అధికారుల సహకారంతో అనేక విధాలుగా సహకరించిన కూరపాటి శ్రీనివాసరావు కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముందు ముందు కాలంలో కూడా ఈ పాఠశాలకు ఆయన సహాయ సహకారాలు అందించాలని ఆశాభావం వ్యక్తంచేశారు.అదే విధంగా జగ్గారం గ్రామస్తులు ప్రధాన ఉపాధ్యాయులు అందించిన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తంగడపల్లిలో ఘనంగా బోనాల పండుగ



చేవెళ్ళ,జులై 31 (విజన్ ఆంధ్ర): ఆషాఢమాసం లో బోనాల పండుగ పురస్కరించుకొని చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మైసమ్మ తల్లికి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుల తో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ వారు గ్రామ ప్రజలను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండాలని పశు ,పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగాఉండాలని, వేడుకున్నట్లు గ్రామ పెద్దలు భక్తులు తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయ ఫర్నిచర్ మాయం

**.. నెట్ ఇంట్లో చెక్కర్లు కొడుతున్న ఆడియో**



స్టేషన్ ఘన్ పూర్, జులై 31 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల పరిషత్ కార్యాలయ ఫర్నిచర్ బదిలీపై వెళ్లిన ఎంపీడీవో మాయం చేసిందన్న ఆడియో బుధవారం నెట్ ఇంట్లో చెక్కర్లు కొట్టడం సంచలనం రేపుతుంది. వివరాల్లోకి వెళితే ఎన్నికల సమయంలో నల్లగొండ నుండి బదిలీపై వచ్చిన ఎంపీడీవో ఉమాదేవి ఎన్నికల అనంతరం తిరిగి నల్లగొండకు బదిలీ అయ్యారు. ఆమె ఇక్కడ విధులు నిర్వహించిన రోజులలో వినియోగించిన కుర్చీలు, కూలర్, బెడ్ ఇతర కార్యాలయ సామాగ్రిని ఈనెల 23న బదిలీపై వెళుతూ సామాగ్రిని తీసుకెళ్లినట్లు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆడియోలో వెల్లడించారు. అంతేకాకుండా మీతో తీసుకువెళ్లిన కార్యాలయ ఫర్నిచర్ ను వెనక్కు పంపించాలని లేనిపక్షంలో జనగామ జిల్లా కలెక్టర్ కు, నల్లగొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆడియోలో విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ దిష్టిబొమ్మల దహనానికి బీఆర్ఎస్ పిలుపు..

**మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపాటు**

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తున్న ఆ పార్టీ నేతలు గురువారం రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిద్ధమయ్యారు. రేపు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేయాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. అధికారం, అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడారని.. ఆ వ్యాఖ్యలను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా గురువారం దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చారు. సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక స్థానం, గౌరవం ఉంది. కనీసం ఈ సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతవని.. ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ.. జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తనస్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను అందరూ ఖండించాల్సిందే. మహిళలకు బీఆర్ఎస్ సముచిత స్థానం, గౌరవం కల్పించింది. మా మహిళా శాసనసభ్యులపై అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారు. రేవంత్ నిక్రుష్టంగా మాట్లాడారు. ఈ అవమానం కేవలం సబితకు, సునితకు జరిగింది కాదు తెలంగాణ ఆడబిడ్డలందరికీ జరిగిన అవమానం. మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయం.

ఆయన అన్‌ఫిట్ ముఖ్యమంత్రి. నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు. కానీ కావాలనే ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారు. తెలంగాణ ఆడబిడ్డల ఉసురు ఆయనకు తగులుతుంది. మా ఇద్దరూ మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలు. ప్రజల దీవెనలు కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చినవాళ్లు. రేవంత్‌లాగా పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కాదు. ఈ విషయం సీఎం గుర్తుంచుకోవాలి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఏ మొహం పెట్టుకుని వచ్చావని ఉపముఖ్యమంత్రి భట్టి అనడం అన్యాయం. ఆడబిడ్డల గురించి అంత ధైర్యంగా మాట్లాడే అధికారం మీకు ఎవరిచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్నా ఏరోజైనా మేం ఆడబిడ్డలను అవమానించామా. ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడాం అంటే వెంటనే మా పద్ధతి మార్చుకున్నాం. అది మా అధినేత కేసీఆర్ మాకు నేర్పిన సంస్కారం. ఇద్దరు మహిళా ప్రజాప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రేవంత్, భట్టి క్షమాపణలు చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వాలు ముదిరాజుల పట్ల వివక్ష విడనాడాలి తీవ్ర అన్యాయం బిసి-డి నుండి బిసిఏలోకి మార్చాలి



(విజన్ ఆంధ్ర )జూలై 31: మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం ముదిరాజును బిసి "డి"నుండి బిసి "ఏ" లో ప్రభుత్వం చేర్చాలని డిమాండ్ చేస్తూ ముదిరాజు మహాసభ ఆధ్వర్యంలో బుధవారం చిన్నశంకరంపేట తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ కు వినతి పత్రం అందించారు.అనంతరం ముదిరాజ్ సంఘం మండల కన్వీనర్ బాపని రాధాకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గిరు క ల యాదగిరిలు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా బీసీ డీ నుండి బీసీఏ లో చేర్చాలని బీసీ కమిషన్ కు ఆదేశాలు ఇచ్చారని ఆదేశాలను అమలు చేయాలని, మత్స్య సంపద పై పూర్తి అధికార హక్కులను కల్పించాలని, మత్స్యశాఖ అభివృద్ధి బోర్డు కార్పొరేషన్ చైర్మన్ గా ముదిరాజులకు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ జిల్లా కార్యదర్శి అయ్యోరి లక్ష్మణ్ జిల్లా కార్యదర్శి గిరుకల యాదగిరి మేడిపెంటయ్య శంకరంపేట మండల గౌరవ అధ్యక్షులు వేమ వెంకటేశం ఎలబోయిన బాబు మండల సలహా దారులు తుపాకుల స్వామి ముంద్రతి ఆంజనేయులు బి భూషణం బి దుర్గయ్య, బాబు టి బాలయ్య తదితరులు ముదిరాజ్ లు పాల్గొన్నారు.

